ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 03 సంచిక -51 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 10 జూన్ 2026



# వృద్ధి రేటు పెంపుపై సీఎం ఫోకస్..

పనితీరు ఆధారంగా శాఖలకు స్కోరింగ్
వివిధ శాఖలకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు నిర్దేశించిన సీఎం
పనితీరు ఆధారంగా స్కోరింగ్ విధానం అమలుకు నిర్ణయం
ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికల రూపకల్పన
ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుపై ఆలోచన
2047 స్వర్ణాంధ్ర లక్ష్య సాధన కోసం డేటా ఆధారిత పాలనపై దృష్టి



**అమరావతిజూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** అన్ని రంగాల్లో అభివృద్ధిని మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిఎస్‌డిపి, జివిఎలపై ప్రణాళిక శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ శాఖల్లో కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్లపై దిశానిర్దేశం చేశారు. **మిగతా 2లో...**



# అండగా ఉంటాం

స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు పవన్ ,లోకేశ్ పరామర్శ

అధికారుల నుంచి వివరాలు ఆరా
కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం
బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి



# కాంగ్రెస్‌కు షాక్

రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ



**న్యూఢిల్లీ: జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ స్థానానికి బరిలో నిలిపిన కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగళవారం నాడు తిరస్కరించారు. ఆమె తన అఫిడవిట్‌లో ఒక క్రిమినల్ కేసు వివరాలను దాచిపెట్టారని బీజేపీ ఆరోపించడంతో నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో బిజెపికి చెందిన**మిగతా 2లో...**

# మహిళా సాధికారతకు మరో ముందడుగు

మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
వారి దెబ్బకే కొందరు ఫ్రామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి**మిగతా 2లో...**

# ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా
సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్



**న్యూఢిల్లీ,జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.**మిగతా 2లో...**



# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

: బొత్స సత్యనారాయణ

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య
మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

# విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి

డిజిటైలేజేషన్, ఎవిలదే కీలక భూమిక -టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సాగాలి
విక్రమ సింహపురి స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల నజీర్ పిలుపు



# అంతర్జాతీయ స్థాయికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్‌తో ఎంఓయూ
పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

**రాజమహేంద్రవరం,జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా విస్తరించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఏపీ టూరిజం శాఖ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ మధ్య చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. విశాఖపట్నంలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు 41వ ఐఏటీవో వార్షిక సదస్సును ప్రతిష్మాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ వార్షిక సదస్సు సందర్భంగా ఒప్పందం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా పర్యాటక రంగానికి చెందిన ప్రముఖులు,**మిగతా 2లో...**



# వృద్ధి రేటు పెంపుపై సీఎం ఫోకస్..

**మొదటిపేజీ తరువాయి**

అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వివిధ ప్రభుత్వ శాఖలకు కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లపై లక్ష్యాలను నిర్దేశించారు. ఇప్పటికే పలు శాఖల్లో జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న సూచికలను మెరుగు పరచి అగ్రశ్రేణి రాష్ట్రాలతో సమానంగా చేరుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. నిర్దేశించుకున్న లక్ష్యాలతోపాటు వాస్తవిక వృద్ధి ఆధారంగా పనితీరును అంచనా వేసేలా స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేసారు. అలాగే రాష్ట్ర, క్షేత్రస్థాయి ఆర్థిక స్థితిగతులను విశ్లేషించేందుకు ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో మౌలిక సదుపాయాలపై చేసే వ్యయంపైనా సమీక్షించారు. ఈ రంగంపై చేసే వ్యయంలో కనీసం 3.5 రెట్ల వరకు ఆర్థిక కార్యకలాపాలు జరిగేలా ప్రోత్సాహం అందించాలన్నారు. రియల్ టైమ్ లో ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలని సూచించారు. 2047 వరకు నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా గవర్నెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని రంగాల్లో సమగ్ర వాల్యూ అడిషన్ పెంచేందుకు శ్రద్ధ పెట్టాలన్నారు. ఉత్పాదక రంగం, తయారీ, గనులు, వాణిజ్యం, రవాణా వంటి రంగాలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, పోర్టులు, ఎయిర్ పోర్టులతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రంగాల్లో కేపీఐలు ఎంత మెరుగ్గా ఉంటే వృద్ధి రేటు కూడా అంతగా పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జీఎస్డిపి పైన అధికారులతో చర్చించారు. అన్ని శాఖల్లో నిర్దేశించిన వృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు**

ఎన్‌డిఏ, నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరు సిఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ నెల 10, 11వ తేదీల్లో సిఎం ఢిల్లీలో ఉండనున్నారు. 10వ తేదీ బుధవారం నాడు ఉదయం 11:30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి ఆయన హాజరవుతారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో పాల్గొంటారు. 11వ తేదీ గురువారం నాడు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 9:15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సమావేశం జరగనుంది. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9 గంటలకు సిఎం చంద్రబాబు అమరావతి చేరుకుంటారు.

# అండగా ఉంటాం

## స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు పవన్ ,లోకేశ్ పరామర్శ





**విశాఖపట్నం,జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎనిమిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎ÷–లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్‌ను తీసుకుని ల్యాబ్‌కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునికీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళా సాధికారతకు మరో ముందడుగు

**మొదటిపేజీ తరువాయి**

ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం‘ అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

**: బొత్స సత్యనారాయణ**

**జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ‘ఎల్జీ పాలిమర్స్‌తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

# కాంగ్రెస్‌కు షాక్

**మొదటిపేజీ తరువాయి**

మహేష్ కేవత్ ఏకగ్రీవంగా ఎన్నికవడం ఖాయమైంది. తెలంగాణలో కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను మీనాక్షి తన అఫిడవిట్‌లో పేర్కొనలేదని, అందువల్లే ఆమె నామినేషన్‌ను తిరస్కరించామని ఎన్నికల అధికారులు తెలిపారు. దీంతో కాంగ్రెస్ అధిష్టాన పెద్దలు కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) అధికారులను కలిసి విజ్ఞప్తి చేయనున్నారు. కాగా కాంగ్రెస్ విజ్ఞాపనపై బుధవారం నాడు సిఇసి స్పందించేవీలుంది.

కర్ణాటకకు చెందిన మీనాక్షి నటరాజన్..కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సన్నిహితురాలిగా పేరొందారు. ఆమె యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలుగా పనిచేశారు. ఈ స్థానంలో పార్టీ సీనియర్ నాయకులు దిగ్విజయ్ సింగ్‌కు బదులుగా మీనాక్షిని బరిలోకి దించడంపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సింగ్‌కు బదులుగా మీనాక్షిని బరిలోకి దించితే, కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపికి ఓటు వేయవచ్చని సీనియర్ నేత నరేష్ జ్ఞాన్‌చందాని ఇదివరకే పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వంతో సరైన సంప్రదింపులు జరపకుండా మీనాక్షిని బరిలోకి దించడం తగదని జ్ఞాన్‌చందాని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఈ నేపథ్యంలోనే సోమవారం నాడు మీనాక్షి నామినేషన్ దాఖలు చేశారు. ఆ వెంటనే జ్ఞాన్‌చందాని కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. దీంతో కేవలం రెండు సీట్లు మాత్రమే గెలిచే అవకాశం ఉన్న బిజెపి, మూడో సీటుకు తన అభ్యర్థిని ప్రకటించింది. తాజా పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని ఒక రిసార్ట్‌కు తరలించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

# అంతర్జాతీయ స్థాయికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం

**మొదటిపేజీ తరువాయి**

అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకునుందని టూరిజం శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్‌కు అనుగుణంగానే ఐఏటీవోతో భాగస్వామ్యం ఏర్పడిందన్నారు. 41వ ఐఏటీవో వార్షిక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం ఏపీకి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖలో జరిగే ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలోని బీచ్‌లు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, వారసత్వ సంపద వంటి పర్యాటక విశేషాలు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం లభిస్తుందని మంత్రి దుర్గేశ్ చెప్పారు. ఒప్పందం ద్వారా ఏపీకి విదేశీ పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని మంత్రి దుర్గేశ్ వివరించారు. సెప్టెంబర్‌లో జరిగే సదస్సుకు దాదాపు వెయ్యి మంది అంతర్జాతీయ టూరిజం ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక టూర్ ఆపరేటర్లకు ప్రోత్సాహంగా ఐఏటీవో సభ్యత్వ నమోదు ఫీజులో 50 శాతం ప్రత్యేక రాయితీ కల్పించడంతో పాటు రూ.10వేల జాయినింగ్ ఫీజును పూర్తిగా

మినహాయించినట్లు దుర్గేశ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పర్యాటక రంగంలో ఇప్పటికే రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరగడంతో భారీ ప్రాజెక్టులు ముందుకు వస్తున్నాయని మంత్రి దుర్గేశ్ చెప్పుకొచ్చారు. ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి అవకాశాలూ పెరుగుతాయని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు. ఈ సదస్సు జాతీయ ట్రావెల్ ట్రేడ్, పర్యాటక రంగ అగ్రనేతల సమక్షంలో ఏపీలోని వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించేందుకు అరుదైన వేదికగా నిలవనుందని మంత్రి దుర్గేశ్ అభిప్రాయపడ్డారు.

# ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

**మొదటిపేజీ తరువాయి**

అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు. మంత్రులతోపాటు అందరూ భూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని చెప్పారు. ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కానన్నారు. సీఎం రేవంత్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిలాగా తాను మాటకారిని కాను.. కానీ మాటపై నిలబడే వ్యక్తిని అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. పదవులు, అధికారం కోసం మాటలు మార్చే వ్యక్తిని తాను కానని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలకు కిషన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. మీరిచ్చిన ఏ గ్యారంటీ అయినా అమలు చేశారా? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వ్యంగ్యంగా అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, ప్రజలను వంచించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గమనించాలంటూ తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా సూచించారు. సీఎం రేవంత్‌కు తాము గులాంలు కామన్నారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి

**నెల్లూరు,జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాలని తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ సభకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విశ్వవిద్యాలయం గత పదిహేడేళ్లుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ నుంచి 3.23 సీజీపీఏతో 'ఎ' గ్రేడ్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ కింద రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రస్తావించారు. డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించిందని వివరించారు. ఈ నిధుల ద్వారా పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతమిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్– టు – విలేజ్, ల్యాబ్ – టు – ల్యాండ్ వంటి కార్యక్రమాలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కరుణ, నిజాయితీ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు, గుర్తింపు, విజయాలను తిరిగి అందిస్తోందని తెలిపారు. యువత పెద్ద కలలు కనాలని, పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించగలరని చెప్పుకొచ్చారు. విద్యే సమాజ మార్పునకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ఉద్ఘాటించారు. విద్యా రంగం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.

-------

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువ

## ప్రజల మన్ననలు పొందుతున్న ఎస్ఐ లోకేష్





**అనంతపురం/కంబదూరు క్రైమ్, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలతో మమేకమవుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు పెద్దపీట వేస్తూ కంబదూరు ఎస్ఐ లోకేష్ కుమార్ మండల ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నారు. సామాన్య ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వారికి చట్టాలపై అవగాహన కల్పించడంలో ముందుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, యువత, సామాన్య ప్రజలు తమ సమస్యలను పోలీసులకు స్నేహపూర్వకంగా తెలియజేసే వాతావరణాన్ని కల్పించడంలో ఎస్ఐ ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారు. మండలంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచారు. ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎస్ఐ లోకేష్ కుమార్ సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజలకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పిస్తూ పోలీసు, ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

# లచ్చనపల్లి ఉపాధి హామీ మహిళా కూలీలకు భద్రతపై అవగాహన.- ఎస్ఐ సురేష్



**అనంతపురం/ గుత్తి జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం లచ్చనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం మహిళా కూలీలకు భద్రతపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ పాల్గొని మహిళలకు పలు సూచనలు చేశారు.మహిళలు ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని తెలిపారు. ఆపద సమయంలో 1091 మహిళా హెల్ప్‌లైన్ లేదా 112 అత్యవసర సేవల నంబర్లకు కాల్ చేసి తక్షణ పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సురేష్ తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున, ఉపాధి హామీ మహిళా కూలీలు పాల్గొని భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.

# ఖేతి బచావో అభియాన్ రైతులకు శిక్షణ కార్యక్రమం



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 9(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండల రైతులకు "ఖేతి బచావో అభియాన్" శీర్షికన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ణూూుజ ఖబతీఅశీశ్రీ నుండి శాస్త్రవేత్తలు హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధాన సమన్వయకర్త శారదా దేవి మరియు మట్టి శాస్త్రవేత్త బాలాజీ నాయక్ మాట్లాడారు.వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,
మట్టి ఆరోగ్య కార్డు (రాశీఅశ్రీ ఎుఖశ్రీష్ట ఋుతీ‌ు)లో సూచించిన ఎరువుల సిఫారసుల్ల ప్రకారం మాత్రమే పంటలకు ఎరువులు వినియోగించాలి అని,ఖజుఘఐఎం ఖజూజూ ద్వార ఎరువుల పంపిణీ జరుగుతోంది. ఇందులో రైతు పేరు పంట పేరు భూమి వివరాలు మరియు మొత్తం ణూూ మొత్తం యూరియా కేటాయింపును చూపవచ్చుఖరీఫ్ కాలంలో పంటలకు వచ్చే పురుగులు మరియు రోగాల నియంత్రణకు శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని సూచించారు. జుశ్రీఅఐఅశీ ఎఫెక్ట్ వల్ల ఆగస్ట్ సెప్టెంబర్ నెలలో వర్షాలు చాల తక్కువ కురుస్థాయ్ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ కాలవ్యవధి (రాష్ట్రశీతీ ణబతీఖఅశీఅ) పంటలు సాగు చేయడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన




**వామపక్షాల ఆందోళనకు ఐఎంఎస్ మద్దతు**
**అనంతపురం / పామిడి, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, వంట నూనెల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ వామపక్ష పార్టీలు మంగళవారం పామిడి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ ఆందోళనకు ఐక్య మాదిగ సమాజ్ (ఐఎంఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది.క్రొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధరల పెరుగుదలను నిరసించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం గుంతకల్లు నియోజకవర్గ సభ్యులు శ్రీనివాసులు, మండల కార్యదర్శి కె.మల్లేష్, ఐఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంకరాజుకాలువ వెంకటేసు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రహమ్, మండల కార్యదర్శి నాగరాజు, సీపీఐ(ఎంఎల్) నాయకుడు దస్తగిరి, సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, ఎదురూరు ముత్యాలు, ఐఎంఎస్ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, మహిళా నాయకులు సర్దాన్, హుసేన్ భీ, దస్తగిరమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా




**ఓర్వకలు ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** ప్రజలపై భారాలు మోపడం ఆపాలిరీవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏ. ఆనంద్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం కేంద్రంలో తాసిల్దార్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ఆర్. ఐ. ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సోషలిస్ట్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఏ. ఆనంద్, యు.టి.యు.సి జిల్లా అధ్యక్షులు ఏ. స్వామి రైతు సంఘ నాయకుడు నల్లన లు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంధన ధరల పెరుగుదల ప్రభావం రవాణా ఖర్చులపై పడటంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించేందుకు తక్షణమే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా ఇంధన, గ్యాస్ ధరల పెరుగుదలపై నిరసనలు చేపట్టాయి. పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరల పెరుగుదల వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రగతిశీల విద్యార్థి సంఘం అధ్యక్షుడు అయ్యన్న, ఏ శ్రీనివాసులు, సూరిబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## నీట్ పేపర్ లీకేజీ పై సమగ్రమైన విచారణ జరిపి నేరస్థులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి -ఎన్,టి,ఏ ను రద్దు చేయాలి




**నంద్యాల, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్):** ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి మధ్య మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యాపారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని దేశవ్యాప్తంగా అనేక మైనటువంటి ప్రముఖ పరీక్షలు సందర్భంగా పేపర్ లీకేజీ వ్యవహారం ప్రారంభిస్తుంది ఇప్పటికే దేశవ్యాప్తంగా గత 12 సంవత్సరాల కాలంలో 89 పరీక్ష పేపర్లు లీక్ కావడం జరిగింది 48 పరీక్షలు రీ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి నీట్ పరీక్ష 23 లక్షల మంది విద్యార్థులు రాస్తే చివరికి పరీక్ష లీకేజ్ అయిందని పరీక్ష రద్దు చేయడం జరిగింది దీని కారణంగా దేశవ్యాప్తంగా 8 మంది విద్యార్థులు ఆహాత్మకు పాల్పడడం జరిగింది దానితోపాటు దేశంలో 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది గతంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్, టి,ఏ)అనేకమార్లు పేపర్ లీక్ చేస్తున్నప్పటికీ దీని వెనకాల అనేకమంది కేంద్ర మంత్రులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర గారు ఉన్నప్పటికీ దీనిపై సమగ్రమైన విచారణ జరపడం గాని లేదా చర్యలు తీసుకోవడంలో కానీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విప్లవం కావడం జరిగింది . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్రమైన విచారణ చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన గారు వెంటనే రాజీనామా చేయాలి భారతదేశ విద్య రంగా వ్యవస్థను కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల్ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగం లో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం చాలా ఇస్తూ విద్యావ్యవస్థను రోజురోజుకు తీవ్రంగా నష్టం చేస్తూ రాష్ట్రాల హక్కులు కాలు రాస్తుంది దీనికి ప్రత్యేక నిదర్శనం ఉమ్మడి జాబితాలో ఉండాల్సినటువంటి నీటి పరీక్షను రాష్ట్రానికి ఎటువంటి సంబంధం లేకుండా పూర్తిగా కేంద్రం నిర్వహిస్తుంది ఈ విధంగా కాకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగా నీటి పరీక్ష నిర్వహించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి రాష్ట్రాల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది . అదే విధంగా గతంలో సీబీఎస్ఈ పరీక్ష పేపర్ల పరిశీలన విషయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఈ అంశంపై సమగ్రమైన దర్యాప్తు సీబీఐకు అప్పజెప్పడంలో కేంద్ర ప్రభుత్వం వెనుక వేస్తుంది దీనిపై కేంద్ర ప్రభుత్వం స్వస్థత ఇవ్వాలి అదే విధంగా దేశంలో ప్రముఖమైనటువంటి అనేక సెంట్రల్ యూనివర్సిటీలో చదువు చదువుతున్న వారు దేశంలో అనేక విభాగాల్లో ముందడుగులో ఉన్నారు అలాంటి సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించేటువంటి సి యు ఈ టి యూజీ టెస్ట్ను పరీక్ష మూడు రోజులు ఉందన్న సమయంలో పరీక్ష రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన ఇవ్వడం జరిగింది . ఇది కేవలం సెంట్రల్ యూనివర్సిటీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి లాబింగ్ వ్యవహారాల నిర్వహించుకోవడం కోసం వారి అవినీతి అక్రమాలు జోబులు నింపుకోవడం కోసం సి యు టి యు యూజీ పరీక్షను రద్దు చేయడం జరిగింది వెంటనే సి యు ఈ టి యూజీ ఎంట్రన్స్ టెస్ట్ను నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఆళ్లగడ్డ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుభాష్, వలి, రాజేష్, అజయ్, దిలీప్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్టపాడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను తక్షణమే రిపేర్ చేయించాలి -సిపిఐ డిమాండ్



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 9(రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ లో ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ గుట్టపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ లో ఉన్నటువంటి మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయక చాలా రోజులు అవుతుంది ప్రజలు త్రాగునీటి లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే మినరల్ వాటర్ ప్లాంట్ ని రిపేర్ చేయించాలి.అదేవిధంగా గ్రామ సచివాలయంలో కూడా ప్రింటర్ల పనిచేయడం లేదు రైతులు బ్యాంకు లోన్ల కోసమని అడంగల్ =ూ= స్కూలు కాలేజీ పిల్లలకు క్యాస్ట్ ఇన్కం సర్టిఫికెట్ల కోసం ఓర్వకల్లుకు వెళ్ళవలసి వస్తుంది. కావున గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి త్వరగా రిపేరు చేయించాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆవుల రాజు చంద్ర ర మౌలాలి రాజు జాషువా తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను దక్షిణమే తగ్గించాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు




**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 9(రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజు వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు ఓర్వకల్లు మండల కేంద్రం బస్టాండ్ లో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ మధుసూదన్ అధ్యక్షతన నిరసన రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ సిపిఎం పార్టీ మండల నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాకముందు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఇప్పుడున్న ధరలతో పోల్చుకుంటే సగానికి తక్కువగా ఉండేవని అలాంటిది ప్రజలు కొనలేని స్థితికి ప్రభుత్వాలు తెచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు మొన్నటి వరకు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ఉండడంతో పెంచకుండా ఉన్నారని ఎన్నికల ఫలితాలు రాగానే ప్రతిరోజు ప్రజలపై బారాల మోపుతూ ఉన్నారని అంతేకాకుండా రైతులు కొనే ఎరువులు ఒక బస్తా పై 400 మొదలుకొని 600 పైగానే రేట్లు పెంచేసారని ఇప్పటికే రైతులు సరైన పంటలు పండక పండినా గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు హోటల్లకు వాడే కమర్షియల్ గ్యాస్ వెయ్యి రూపాయలకు పైగా పెంచి చిన్నచిన్న వ్యాపారస్తులు మరియు హోటల్లు మూతపడడానికి కారణమయ్యారని విమర్శించారు కనుక ఇప్పటికైనా తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ మరియు కమర్షియల్ గ్యాస్ సేంద్రియ ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ప్రజలు రైతులు కార్మికులు తిరగబడతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కార్యకర్తలు మద్దయ్య కేశలు ఎల్ల రాజు రాజు మధు చిన్న జాస్వా చంద్ర తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పార్టీ సభ్యత్వ కార్డు తీసుకురావాలి

### మండల కన్వీనర్ కొండా పురుషోత్తం



**చిప్పగిరి, జూన్, 9, (రిపబ్లిక్ న్యూస్)** ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత కార్డు తీసుకురావాలని మండల కన్వీనర్ కొండా పురుషోత్తం కోరారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు సారథ్యంలో ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశానుసారం ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించబడే చిప్పగిరి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నిర్వహించబడుతుంది అని, సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని,మండలం లోని గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు యూనిట్ కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సానుభూతిపరులు మీ అందరి భాగస్వామ్యంతో పార్టీ బలోపేతానికి ఈ సమావేశం ఒక కీలక వేదికగా నిలుస్తుందనిపై టిడిపి యాప్ లో లో హాజరు,ఎజెండా,తీర్మానాలు ఫీడ్ బ్యాక్ వివరాలు నమోదు చేయవలెను అని తెలిపారు.

## చిప్పగిరి నందు యోగ డే శిక్షణ కార్యక్రమం



**చిప్పగిరి, జూన్, 9,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు ఏవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో యోగ డే శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పిటి రాజేశ్వరి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, మాట్లాడుతూ శరీరక మరియు మానసిక ఆరోగ్యానికి మెరుగు పరచడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ సావిత్రమ్మ, సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వెలుగు ఏపిఎం శివయ్య ,హౌసింగ్ ఇన్స్పెక్టర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, జూనియర్ అసిస్టెంట్ సంజీవ్ ,అస్పిరేషనల్ బ్లాక్ నరసింహులు, పంచాయతీ సెక్రటరీలు, మొదలగు వారు పాల్గొన్నారు.

## కర్నూలులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### 16 మందికి ఆర్థిక సాయం అందించిన మంత్రి టీజీ భరత్ గుప్తా

**పార్టీలకు అతీతంగా ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ కొనసాగుతుందని మంత్రి వ్యాఖ్య మొత్తం రూ. లక్షల్లో సాయం అందజేత**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి రూ.1,00,358, మధురమణి రూ.4,41,654, స్వప్న రూ.25,541, మౌనిక రూ.51,367, మాధవ కృష్ణ రూ.40,184, పద్మశ్రీ రూ.37,584, మనోహర్ రూ.52,800, శ్రీనివాసరావు రూ.35,000, మహమ్మద్ షబాజ్ ఖాన్ రూ.36,800, మలాన్ బీ రూ.40,384, చాకలి చంద్రశేఖర్ రూ.51,200, సుధీర్ కుమార్ రూ.30,000, ఉదయ్ కుమార్ రూ.67,482, షేక్ బద్రున్నీసా రూ.41,048, విజయ భాస్కర రాజు రూ.36,733, బచ్చల ఉమా (బచ్చల సునీల్ కుమార్ రెడ్డి)కు రూ.7,52,801 విలువైన చెక్కులు అందజేశారు.ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. సాయం పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు మంత్రి టీజీ భరత్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటివరకు కర్నూలు నియోజకవర్గంలో మొత్తం 188 మందికి రూ.1,85,29,563 మేర సహాయం అందించామని మంత్రి వెల్లడించారు.

## ఈద్గా మస్జిద్ కేంద్రంగా ప్రజలకు సహాయం

### హసన్ కు షకీల్ షఫీ రూ.18 వేల చెక్కు అందజేత -వేల మందికి జమాతే ఇస్లామీ హింద్ సేవలు



**అనంతపురం సంక్షేమం, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):**ఈద్గా మస్జిద్ కేంద్రంగా ప్రజలకు సహాయం అందించడంలో ముందుంటామని ముతవల్లి అల్హాజ్ కె.యం. షకీల్ షఫీ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ ఈద్గా మస్జిద్ వద్ద యూజెఏసీ, జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ వెరిఫికేషన్ హెల్ప్ డెస్క్ విజయవంతంగా నెలరోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంచిన ఈ సేవలను ఇప్పటివరకు దాదాపు 2 వేల మంది వినియోగించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జామియా మసీదు ముతవల్లి అల్హాజ్ కె.యం. షకీల్ షఫీ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. హెల్ప్ డెస్క్ వద్ద నెల రోజులపాటు అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలందించిన అమీనుల్ హసన్‌ను ప్రత్యేకంగా సత్కరించారు.హెల్ప్ డెస్క్ నిర్వహణ ఖర్చులు, పారితోషికాల నిమిత్తం రూ.18 వేల విలువైన చెక్కును అమీనుల్ హసన్‌కు అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ప్రజా సేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఐఎంఎం మాము భాష, కాంగ్రెస్ నాయకులు శర్మాస్, మేనేజర్ అబ్దుల్ హై, హాజీ పీరా, ఇబ్రహీం నూర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అద్భుత చొరవ....

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ హెచ్-40 బ్రిడ్జి కింద సర్వీస్ రోడ్డు నిర్మాణం

### బ్లాక్ స్పాట్ తప్పించి సురక్షితమైన ప్రయాణంనకు మార్గం సుగమం

### నిరంతరం పనిచేయు సీసీటీవీ కెమెరాలు, సోలార్ లైట్ల ఏర్పాటు - పరిసర ప్రాంతాల ప్రజలు, రైతుల హర్షం





**నంద్యాల క్రైం, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని పాణ్యం మండలం సుగాలి మెట్ట గ్రామం నుండి పిన్నపురం గ్రామానికి వెళ్ళడానికి ప్రజలు జాతీయ రహదారికి ఎదురుగా (ఆపోజిట్ లో) వెళ్ళవలసి వచ్చేది. ఈ క్రమంలో అక్కడ గత కొంతకాలంగా విపరీతంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్ యొక్క పరిస్థితిని గమనించిన పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తక్షణమే స్పందించారు. ప్రమాదాలను పూర్తిగా నివారించడమే లక్ష్యంగా, సుగాలిమెట్ట నుండి ఎన్ హెచ్-40 రోడ్డు బ్రిడ్జి కింద గుండా వెళ్లేలా, నేషనల్ హైవే, రెవెన్యూ, ఎలక్ట్రికల్, అధికారులు, పబ్లిక్ సహాయ సహకారంతో ఒక సురక్షితమైన సర్వీస్ రోడ్డును వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సంబంధిత అధికారులు హాజరై నూతనంగా నిర్మించిన రోడ్డును అండర్ పాస్ బ్రిడ్జిను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, డిజిపి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి ఉంచిందని,రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సువాలిమెట్ట, పిన్నాపురం గ్రామ ప్రజల సౌకర్యార్థం ఒక నూతన అండర్ పాస్ ను, ప్రత్యేక రోడ్డును అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. రోడ్డు ప్రమాదం అనేది జరిగితే అందులో రెండు వైపులా ఉన్నవారూ బాధితులే అవుతారని, ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ స్పాట్ నివారణ కొరకు ఇంతకుముందు ప్రజలు యూటర్న్ తీసుకోవడానికి సుమారు 5.5 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది.ఎక్కువ దూరం ప్రయాణించలేక వాహనదారులు షార్ట్‌కట్ కోసం రాంగ్ రూట్ (తప్పుడు వైపు) లో ప్రయాణించడం వల్లే ఇక్కడ ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుండేవి. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఐదు కిలోమీటర్ల పరిధిలో వాహనదారులు ఎవరూ కూడా ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా 'రాంగ్ సైడ్ డ్రైవింగ్' (తప్పుడు వైపు ప్రయాణం) చేయవద్దని, కొత్తగా ఏర్పాటు చేసిన అండర్ పాస్‌ను ఉపయోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలని పోలీస్ శాఖ ప్రజలను కోరుతోంది. ఒక్క ప్రమాదాన్ని నివారించగలిగినా అది ఒక కుటుంబానికి పెద్ద ప్రాణభిక్ష అవుతుందని ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు. ఈ అండర్ పాస్ నిర్మాణానికి సహకరించిన రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెండు గ్రామాల ప్రజలకు జిల్లా పోలీస్ అధికారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఈ రోడ్డు వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు**

జాతీయ రహదారిపై ఎదురెదురుగా వెళ్లి ప్రమాదంలకు గురికావడము నిరోదించడము వల్ల రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించబడతాయి. ప్రజలకు ఈ నూతన సర్వీస్ రోడ్డు ద్వారా ప్రయాణ దూరం దాదాపు 5.5 కిలోమీటర్ల మేర తగ్గడంతో పాటు సమయం,ఇంధనం కూడా ఆదా అవుతాయి. పొలాలకు వెళ్లే రైతులతో పాటు, మూగజీవాలు (పశువులు) కూడా ఎటువంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా రోడ్డు దాటడానికి ఈ మార్గం ఎంతో అనుకూలంగా మారింది. ఈ మార్గంనకు ఇరువైపులా సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం వలన రాత్రి ప్రమాదాలను నివారించడమే కాకుండా నిరంతరం పనిచేయు సీసీటీవీ కెమెరాలను అమర్చడం వలన నేరాలు జరగకుండా నివారించవచ్చు.

**సులభతరమైన ప్రయాణం**

సుగాలిమెట్ట, చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఎటువంటి ప్రమాదములు జరగకుండా సునాయాసంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా, ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన ఈ సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేసిన పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సిబ్బందిని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## గుత్తి కోటను సందర్శించిన కరాటే ప్రపంచ స్థాయి అవార్డు గ్రహీత మంజునాథ్





**అనంతపురం/ గుత్తి జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్)**

కరాటే ప్రపంచ స్థాయి అవార్డు గ్రహీత మంజునాథ్ మంగళవారం గుత్తి కోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు గుత్తి కోట వద్ద ఆయనకు గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ ఘన స్వాగతం పలికారు.

అనంతరం గుత్తి కోట పురావస్తు శాఖ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో మంజునాథ్ తన బృందంతో కలిసి పాల్గొని సుమారు 30 నిమిషాల పాటు యోగా చేశారు. కమిషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా కమిషనర్ జబ్బార్ మియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యం ప్రతి వ్యక్తి చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని సూచించారు.గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి పట్టణం, గుత్తి కోట అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మంజునాథ్ కూడా గుత్తి కోట విశిష్టతను మరింత ప్రచారం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 20వ తేదీన గుత్తి కోటలో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా యోగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంజునాథ్ మాట్లాడుతూ గుత్తి కోట సందర్శనతో పాటు యోగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తొలిసారిగా గుత్తి కోటకు వచ్చానని, కోట చారిత్రక వైభవం తనను ఆకట్టుకుందని తెలిపారు.

యోగ గురువులు కృష్ణయ్య, రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ తరగతులు దాదాపు రెండు గంటల పాటు సాగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, గుత్తి కోట గైడ్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్, డోలాక్ షఫీ, పురావస్తు శాఖ సిబ్బంది షారుణ్, అమృత్, మున్సిపల్ సిబ్బంది, యోగా విద్యార్థులు, కోట ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పెరిగిన ఇంధన ధరలకు నిరసనగా గుత్తిలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా






**అనంతపురం/ గుత్తి జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్)**

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గుత్తి గాంధీ సర్కిల్‌లో మంగళవారం సిపిఐ, సిపిఎం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు పప్పుధాన్యాలు, వంటనూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, పెద్ద పెట్టుబడిదారులకు ప్రాధాన్యం ఇస్తూ దేశ సంపదను వారికి ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ లౌకిక శక్తులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, సిపిఎం మండల కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి నజీర్ మహమ్మద్, మండల నాయకులు మధు, రామాంజి, సురేష్, అమలీ, మల్లికార్జున, రమణ, రేణుకమ్మ, రామకృష్ణ, మల్లేష్, మల్లికార్జున, రమేష్, నవీన్ యాదవ్, బండల రామాంజనేయులు, చందు, ఊర్మిళ, పొన్నూరమ్మ, సుజాత, గౌరమ్మ, డానియల్, షఫీ, ఆటో అమర్, శివకుమార్, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్

బుధవారం 10 జూన్ 2026

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

## నల్ల బెలూన్లతో నిరసన తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు

**ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో, మహిళలు, యువత, రైతులకు మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**గౌరు చరితమ్మ నన్ను కబ్జా అని పదేపదే ఆరోపిస్తుంది ఇంతవరకు ఏ ఒక్క ఆరోపణ కూడా నిరూపించలేక పోయారు**

**కల్లూరు ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
కల్లూరు అర్బన్ , ముజఫర్ నగర్ సమీపంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి ముందు వైఎస్సార్సీపీ నాయకులు నల్ల బెలూన్లను గాల్లోకి ఎగురవేసి నిరసన తెలిపారు.ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, కర్నూలు నగర మాజీ మేయర్ బి.వై. రామయ్య మరియు నాయకులు మహిళా నేతలు.కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఎన్నికల ముందు "సూపర్ సిక్స్" పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారని అన్నారు. ఆడబిడ్డ నిధి, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతులకు గిట్టుబాటు ధరలు, మహిళలకు ఆర్థిక భరోసా వంటి కీలక హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పాలనను పక్కనబెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగంతో













రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలతో కాలం గడుపుతోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గ్రామ గ్రామాన, వార్డు వార్డులో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పై సవాల్ విసిరిన కాటసాని రామభూపాల్ రెడ్డి వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే చరిత రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితమ్మ . నన్ను కబ్జాదారుడని పదేపదే ఆరోపిస్తున్నారు. కానీ మీరు అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క ఆరోపణను కూడా నిరావించలేకపోయారు. నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురండి" అని సవాల్ విసిరారు.రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నాయకులకు లేదని, రైతులకు అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతుల వద్ద నుంచి 50 శాతం వరకు కమిషన్లు వసూలు చేస్తున్నా మీరు ఉద్యోగుల బదిలీల విషయంలో కూడా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు" అని ఆరోపించారు.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని ఎక్కడైనా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రైతులకు న్యాయం చేసిన నాయకుడిగా నా రాజకీయ జీవితం ప్రజల ముందే ఉంది.మీరు కూడా రైతుల వద్ద కమిషన్లు వసూలు చేయలేదని ప్రజల ముందు ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నారా అంటూ పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి కాటసాని రామభూపాల్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మరియు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు,మహిళ నేతలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో వైఎస్ఆర్సీపీ భారీ నిరసన

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై మండిపాటు బెలూన్లు ఎగరవేసి ఆందోళన; హామీల అమలులో విఫలమైందని ఆరోపణ**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను నిరసిస్తూ కర్నూలులో వైఎస్ఆర్సీపీ నాయకులు భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బెలూన్లు ఎగరవేసి నిరసన తెలిపారు. అనంతరం ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించిందని తీవ్ర విమర్శలు చేశారు. మహిళలకు "ఆడబిడ్డ నిధి" కింద నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలపై ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు.
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద కుటుంబాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతు భరోసా అందక, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు సంక్షోభంలో ఉన్నారని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు.
వైఎస్ఆర్సీపీ మహిళా విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగం, మహిళా సంక్షేమం తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆమె అన్నారు.
గ్రామ స్థాయిలో సేవలందించిన వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు



రాజకీయాలు కొనసాగుతున్నాయని వైఎస్ఆర్సీపీ నేతలు ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, మాజీ వాలంటీర్లు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ-సర్వేలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**45 లక్షల మొక్కల లక్ష్యం సాధన,**

**జలధారజలహారతి పనుల వేగవంతం,**

**జూన్ 21 యోగా దినోత్సవంలో విస్తృత భాగస్వామ్యం లక్ష్యంగా అధికారులకు ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
కర్నూలు జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియలో పొరపాట్లు లేకుండా నాణ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి రెవెన్యూ, ప్లాంటేషన్, హౌసింగ్, జలధారజలహారతి, అక్షరాంధ్ర తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రీ-సర్వేలో జాయింట్ ఎల్‌పిఎంలు ఒక గ్రామంలో 2 శాతం మించకూడదని స్పష్టం చేసిన కలెక్టర్, భూ రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మ్యుటేషన్లు, పాస్‌బుక్‌లు, ఈ-కేవైసీ ప్రక్రియలను వేగవంతం చేసి కనీసం 95 శాతం ఖచ్చితత్వం సాధించాలని సూచించారు. అలాగే నోషనల్, జీరో ఖాతాలు ఉండకూడదని ఆదేశించారు.
భూ వర్గీకరణలో తప్పిదాలు జరగకుండా డీఎల్ఆర్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఇనాం భూముల





వివరాలను సరిచూసి పంపాలని పేర్కొన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో నోటీసులు లేకుండా సర్వేలు జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని హెచ్చరించారు.
ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే 25 లక్షల మొక్కలు సిద్ధంగా ఉండగా, మిగిలిన 20 లక్షలు రెండు నెలల్లో సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, వివిధ శాఖల ద్వారా మొక్కల పంపిణీ చేపట్టాలని తెలిపారు.
జలధారజలహారతి పనుల్లో 91 శాతం గ్రౌండింగ్ పూర్తయిందని పేర్కొంటూ మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి వనరుల అభివృద్ధి పనులు సమర్థవంతంగా జరుగుతున్నాయని అభినందించారు.
హౌసింగ్ విభాగంలో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి లేని మండలాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.
యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అక్షరాంధ్ర కార్యక్రమంలో వాలంటీర్ నమోదు దాదాపు పూర్తయిందని, లెర్నర్స్ నమోదు లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు పరిశీలించాలని ఎంపీడీఓలకు సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ, డీఎఫ్ఓ, హౌసింగ్, డ్వామా, డీఆర్‌డీఏ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్జన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం

**సర్జన్స్ వీక్ (జూన్ 815) సందర్భంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా కర్నూలు శాఖ వెల్లడింపు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
కర్నూలు మెడికల్ కాలేజ్‌లో అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా కర్నూలు చైర్మన్, సర్జరీ విభాగాధిపతి & ప్రొఫెసర్ డా. పి. హరి చరణ్ పాల్గొని మాట్లాడుతూ, జూన్ 8 నుంచి 15 వరకు సర్జన్స్ వీక్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా ఈ వారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.సర్జన్స్ వీక్ సందర్భంగా ప్రజల్లో శస్త్రచికిత్సలపై అవగాహన పెంపొందించడం, ఆధునిక వైద్య సాంకేతికతలపై చర్చలు, వైద్య విద్యార్థులు మరియు యువ వైద్యుల కోసం శాస్త్రీయ సమావేశాలు, అలాగే ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొక్కలు నాటే ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా కర్నూలు శాఖ చైర్మన్ డా. హరి చరణ్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా. ఎస్.వి. రామ్మోహన్ రెడ్డి, డా. రామచంద్ర నాయుడు, ప్రొఫెసర్లు డా. కోటి రెడ్డి, డా. మాధవి శ్యామల, డా. జయరాం, సెక్రటరీ డా. బి.జి. రాహుల్, అసోసియేట్ డాక్టర్ విజయబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీలు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐల నుండి సీఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ అభినందనలు

**కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ**

**ప్రజాసేవలో మరింత బాధ్యతతో పనిచేయాలని సూచన**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)** కర్నూలు రేంజ్ పరిధిలో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) స్థాయి నుండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పదోన్నతి పొందిన పోలీసు అధికారులు కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులను డీఐజీ అభినందించారు. పదోన్నతితో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని ఆయన అన్నారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో మరింత చొరవ చూపాలని డీఐజీ సూచించారు.సీఐలుగా పదోన్నతి పొందిన వారిలో ఎ.పి. శ్రీనివాసులు, జీవన్ రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, ధనుంజయ, తిమ్మయ్య, లక్ష్మీనారాయణ, హనుమంతయ్య, లలిత ఉన్నారు. ఈ సందర్భంగా వారు డీఐజీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగ ఓట్ల తొలగింపుపై సీరియస్‌గా కృషి చేయాలి

**మంత్రి టీజీ భరత్ గుప్తా**

**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
త్వరలో జరగనున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా సూచించారు.కర్నూలు నగరంలోని తన కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్, కో-క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు తదితరులతో ఆయన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వార్డుల్లో ఉన్న దొంగ ఓట్లను గుర్తించి తొలగించేందుకు ఇదే సరైన అవకాశమని తెలిపారు. ఈ అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకుని అర్హత లేని ఓట్ల తొలగింపుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఈ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని సూచించిన మంత్రి, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్పకు ఘన నివాళి

**నివాళులర్పించిన కుటుంబసభ్యులు, వైసిపి నాయకులు**



**అనంతపురం / ఉరవకొండ క్రైమ్, 09,(రిపబ్లిక్ న్యూస్):**
మాజీ వైస్ ఎంపీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు తలారి నారాయణప్పకు పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం చాబాల గ్రామంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నేతలు భావోద్వేగానికి గురయ్యారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి, వై. ప్రణయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బిందెల సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిందెల సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నారాయణప్ప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి విధేయుడిగా, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు.నారాయణప్ప మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, చాబాల గ్రామ ప్రజలకు, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కీర్తిశేషులు తలారి నారాయణప్ప ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల జగదీష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డీస్ సురేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, ముష్టి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్యాపిలి కిష్టబీమా, గ్రామ అధ్యక్షుడు రామచంద్ర, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నాటికి ఎన్ హెచ్ -340జ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**ఎన్ హెచ్-340జ రహదారి విస్తరణ పనులను ఆగస్టు నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో నంద్యాల చెక్ పోస్ట్ నుండి నందికొట్కూరు రోడ్డువరకు జరుగుతున్న ఎన్ హెచ్-340జ విస్తరణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల చెక్ పోస్ట్ నుంచి నందికొట్కూరు రోడ్డువరకు మొత్తం 9 కిలోమీటర్ల రహదారి విస్తరణ ప్రాజెక్టులో ఇప్పటివరకు సుమారు 7.5 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 1.5 కిలోమీటర్ల పరిధిలో పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అధికారులు వివరాల ప్రకారం మిగిలిన 1.5 కిలోమీటర్లలో సుమారు 1 కిలోమీటర్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని, ఇంకా 500 మీటర్ల పరిధిలో మాత్రమే సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఇందులో సుమారు 300 మీటర్ల పరిధి సమస్యాత్మక ప్రాంతంగా ఉందని అధికారులు వెల్లడించారు.ప్రాజెక్ట్ పరిధిలోని ఆలయ ప్రాంతం కారణంగా కొంత పనుల ఆలస్యం జరుగుతోందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ పరస్పర అవగాహనతో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివాదాలను సమన్వయంతో పరిష్కరించి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ రహదారి విస్తరణ పూర్తయితే ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ వసతులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఒబులేసు, నేషనల్ హైవే ఈఈ విజయభాస్కర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటు సంస్కృతి

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**





**బనగానపల్లె, జూన్ 9 రిపబ్లిక్ న్యూస్** కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలతో ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తోందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు. మంగళవారం బనగానపల్లెలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చంద్రబాబు వెన్నుపోటు రెండేళ్లు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చా వేదిక, ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శన ఏర్పాటు చేయగా, పార్టీ శ్రేణులు నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు.కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారం కోసం వివిధ వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు అలవాటైపోయాయని వ్యాఖ్యానించారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, సంబంధం లేని అంశాల్లో వైఎస్సార్సీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేసి జైళ్లకు పంపిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అసలు వెన్నుపోటు రాజకీయాలకు ప్రతీక కూటమి ప్రభుత్వమేనని అన్నారు.కార్యక్రమంలో అత్తార్ జాహీద్ హుస్సేన్, గుండం నాగేశ్వర్ రెడ్డి, సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, బీవీ నాగార్జున రెడ్డి, అబ్దుల్ ఫైజ్, సన్నల జనార్ధన్ రెడ్డి, తోట బుచ్చిరెడ్డి, అంబటి రవి రెడ్డి, కునుకుంట్ల రామన్న, శ్రీనివాస నాయక్ తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపుపై వామపక్షాల రాస్తారోకో

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం**




**అనంతపురం / గుంతకల్, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం గుంతకల్ హనుమాన్ సర్కిల్‌లో భారీ రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్‌ఎండీ గౌస్, సీపీఎం నాయకులు సురేంద్ర, ఐఎఫ్‌టీయూ పట్టణ కార్యదర్శి రాందాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వామపక్ష, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




**నాలుగు సార్లు పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడం దారుణం**

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సురేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మహేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత మూడు నెలల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం దారుణమని విమర్శించారు. ఇంధన ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా ఛార్జీలు అమాంతం పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం పదేపదే ధరలను పెంచుతోందని ఆరోపించారు. పెంచిన ఇంధన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఎక్సైజ్ సుంకం, వ్యాట్‌లను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించాలని కోరారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, వెంకట్ నాయక్, దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పీసీ కుళ్లాయప్ప, ఏఐటీయూసీ నాయకులు సురేష్, ఈశ్వరయ్య, ఆటో యూనియన్ నాయకులు అంజి, చితంబరం, శంకరప్ప, కత్తి శ్రీను, గురుస్వామి, ప్రసాద్, పుల్లయ్య, ఏఐవైఎఫ్ నాయకులు నందు, బాబి, సీపీఎం నాయకులు రంగమ్మ, చంద్రశేఖర్, జ్యోతి, జయమ్మ, తిమ్మప్ప, ఆటో శివ, ఉలిగప్ప, రాము, ఖాదర్, ఈరన్న, కిష్టప్ప, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, సాయినారాయణ, భాష, కాంగ్రెస్ నాయకులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

**కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**

**50 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల వద్ద సీసీ నిఘా ఏర్పాటు కమిషనర్ చాంబర్‌లోనూ ప్రత్యక్ష పర్యవేక్షణ స్క్రీన్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
నగర రహదారులపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. ఆయన వెంకటరమణ కాలనీ, గౌరి గోపాల్ ఆసుపత్రి కూడలి, రైల్వే స్టేషన్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బస్టాండ్ ఎదురుగా ఉన్న యూకాన్ షాపి సమీపంలో ఓ మహిళ రహదారిపై చెత్త వేయడానికి రావడంతో కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. రహదారులపై చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమెకు హితవు పలికారు.నగరంలో చెత్త ఎక్కువగా పేరుకుపోయే 50 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల (జీవీపీలు) వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచుతున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కెమెరాల దృశ్యాలను సంబంధిత శానిటేషన్ పర్యవేక్షకుల మొబైల్ ఫోన్లకు అనుసంధానం చేయడంతో పాటు,



కమిషనర్ చాంబర్లో ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేసి తాను కూడా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.
అలాగే వ్యర్థాలు అధికంగా వచ్చే ప్రాంతాల్లో 10 ప్రత్యేక చెత్త ట్రాలీలు అందుబాటులో ఉంచామని, అవసరాన్ని బట్టి త్వరలో మరో 10 ట్రాలీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రజలు ఇంటి చెత్తను రహదారులపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని ఆయన సూచించారు.ఇంటి చెత్త సేకరణలో సమస్యలు ఉంటే ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 9766కు కాల్ చేయవచ్చని లేదా 7422992299కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు. నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.
అనంతరం కమిషనర్ కలెక్టరేట్ కార్యాలయంలోని అన్న




క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు జిలానీ, మునిస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు ఎస్పీ హెచ్చరిక**

**వాట్సప్, టెలిగ్రామ్ ద్వారా నకిలీ పెట్టుబడి గ్రూపులు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచన**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
కర్నూలు జిల్లాలో ఇటీవల కాలంలో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు.
సైబర్ నేరగాళ్లు తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని, ఐ పీ ఓ లలో ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని, క్రిప్టో ట్రేడింగ్ ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని నమ్మిస్తూ ప్రజలను మోసగిస్తున్నారని ఆయన తెలిపారు.
వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నకిలీ పెట్టుబడి గ్రూపులను ఏర్పాటు చేసి అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాలు తీసుకుని కొంత లాభం చూపించి నమ్మకం కల్పించి, తరువాత పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించేలా ప్రలోభాలకు గురి చేస్తున్నారని వివరించారు. డబ్బులు జమ అయిన తరువాత నేరగాళ్లు సంబంధాలు తెంచుకుని బాధితులను మోసం చేస్తున్నారని తెలిపారు.



పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థలు లేదా ప్లాట్‌ఫారమ్‌లు సెబీ గుర్తింపు పొందినవా కాదా అని తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అపరిచిత లింకులు, యాప్‌లు లేదా పెట్టుబడి ఆహ్వానాలను నమ్మి డబ్బులు పంపరాదని హెచ్చరించారు.
ఓటిపి లు, యూపీఐ పిన్ లు, బ్యాంక్ వివరాలు, కార్డు సమాచారం వంటి వ్యక్తిగత ఆర్థిక వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.inల వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ తెలిపారు. త్వరగా ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# చేయి కోల్పోయినా.. భవిష్యత్తుకు చేయూత

**పేద కుటుంబానికి నిత్యావసరాల అందజేత -సామాజిక సేవలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్**

**అనంతపురం సంక్షేమం, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
దానం చేయడం అంటే ఆదుకోవడం కాదు .. బ్రతికేందుకు దారి చూపించడం అంటారు డాక్టర్ ఎస్. నిర్మలమురళి. భవిష్యత్తు కోల్పోయిన వ్యక్తి .. కుటుంబానికి ఆధారంగా నిలిచాడు అయితే ప్రమాదంలో అవయవాన్ని కోల్పోతే ఆ కుటుంబం ఎదుర్కొనే కష్టాలు వర్ణనాతీతం. అలాంటి ఆపదలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం అండగా నిలిచాయి. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో తపోవనం ప్రాంతానికి చెందిన శివయ్య, లక్ష్మీదేవి దంపతుల కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రవాస భారతీయుడు శ్రీనివాసులు, ఆయన తండ్రి, విశ్రాంత అటవీ శాఖ అధికారి ప్రభు ప్రసాద్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బియ్యంతో పాటు మొత్తం 38 రకాల నిత్యావసర వస్తువులను కుటుంబానికి అందించారు.
శివయ్య ప్రైవేటు బస్సులో క్లీనర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని




పోషించేవాడు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒక చేతిని కోల్పోవడంతో ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు కుటుంబ పరిస్థితిని స్వయంగా పరిశీలించి సహాయం అందించారు.

**శివయ్యకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాం**

ఈ సందర్భంగా డాక్టర్ నిర్మలమురళి మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడం ప్రతి



ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధి కోల్పోయిన శివయ్యకు అతని శారీరక పరిస్థితికి అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన ట్రస్ట్ చైర్మన్ నిర్మల మురళి కి శివయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.
సేవా కార్యక్రమం ద్వారా నిత్యవసరాలు అందించిన వారిలో ట్రస్ట్ చైర్మన్ తో పాటు ట్రస్ట్ సభ్యులు, దాతలు, ప్రముఖులు తదితరులు ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరల పెంపుపై కామ్రేడ్ల రాస్తారోకో.

**రైల్వే కోడూరు జూన్ 9 రిపబ్లిక్ న్యూస్.**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల పై పెంచిన ధరలకు నిరసనగా ఓబులవారిపల్లి మండలం మంగంపేట చెన్నకేశవ స్వామి దేవాలయం పక్కన కడప చెన్నై జాతీయ రహదారి పైన కామ్రేడ్లు రాస్తారోకో మంగళవారం నిర్వహించారు,పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని, ధరలు తగ్గించే వరకు పోరాటాలు కొనసాగుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, వామపక్ష పార్టీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి,పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ, ఏపీఎండీసీ జనరల్ సెక్రటరీ పోకూరి మురళి, డీహెచ్‌పీఎస్ ఏరియా నాయకులు దార్ల నాగేశ్వరరావు, కటారి గోపాల్, మోడీ శివయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితులు, పశ్చిమాసియా యుద్ధాలను సాకుగా చూపుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వరుసగా పెంచుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ధరలు పెంచబోమని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అనంతరం ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపించారు.ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు పలుమార్లు తగ్గినప్పటికీ దేశంలో ఇంధన ధరలు తగ్గించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పన్నులు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాల్సి



ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కాకినాడ కేజీ బేసిన్ నుంచి ఉత్పత్తి అయ్యే సహజ వాయువులో 50 శాతం రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడం వల్ల చిన్న హోటళ్లు, స్వయం ఉపాధి పొందుతున్న వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, రోజమ్మ, మహిళా సమాఖ్య నాయకులు, కన్నయ్య, వెంకట్ రెడ్డి, కీర్తి, దినేష్, మణికంఠ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.
కోడూరులో........
కూటమి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై పెంచిన రేట్లను ఉపసంహరించుకోవాలని వామపక్షాలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ సిపిఎం సి పి ఐ ఎం ఎల్ రైల్వే కోడూరు టోల్గేట్ గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో మంగళవారం నిర్వహించారు, జిల్లా నాయకులు సిపిఎం సిహెచ్ చంద్రశేఖర్, సిపిఐ జిల్లా



నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్ల లాభాల కోసం ప్రధానమంత్రి మోడీ మేనెలలోనే 11 రోజుల్లో నాలుగు సార్లు రేట్లు పెంచి ప్రజల నెత్తిన బండ వేశారని, తీరు మార్చుకొని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని కామ్రేడ్లు హితవు పలికారు, రాష్ట్ర ప్రభుత్వం 30 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 20 రూపాయలు పన్ను రూపంలో ప్రజల నెత్తిన భారం వేసారని కేజీ బేసిన్లోని గ్యాస్ లో 50% వాటా రాష్ట్రానికి రావాల్సి ఉండగా అంబానీ అదానీలు దోచుకుపోతున్నారని విమర్శించారు బిజెపి ప్రభుత్వానికి ముందు దేశంలో 300 రూపాయలు ఉన్న వంటగ్యాసు ఇప్పుడు 1000 అయిందని పెట్రోల్ డీజిల్ 35,45 రూపాయలు ఉండగా ఇప్పుడు అది 110 రూపాయలకు చేరుకుందని, ఇది మోడీ విధానాల లోపమని కామ్రేడ్‌లు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దారుల రాజశేఖర్ సిపిఐ ఎంఎల్ గిరి చెన్నయ్య సుబ్బయ్య సిపిఎం నాయకులు లింగాల యానాదయ్య పి జాన్ ప్రసాద్ కర్రతోట హరి నారాయణ బండారు రాజశేఖర్ బొజ్జ శివయ్య సిపిఐ యానాది జై చంద్ర తదితరులు పాల్గొన్నారు




# 95 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 9 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లాలో 95 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.
జిల్లా వ్యాప్తంగా 84,531 మంది రైతుల నుంచి 3,85,122.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,66,900 మంది రైతులకు 708,04 కోట్ల రూపాయలు చెల్లింపు జరిపమన్నారు.
జిల్లా వ్యాప్తంగా 311 కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని , రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

## రామకుప్ప మండలం శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ఈరోజు నిజరూపంగా నాగుపాము భక్తాదలకు ఆశీర్వాదం కలిపించినది



**రామకుప్పంజూన్ 9**
**( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు రామకుప్పం మండలం సుబ్రహ్మణ్య దేవాలయంలో నాగ పాము కనిపించడం చాలా ఆనందకరంగా ఉన్నది భక్తాదులకు ఆశీర్వాదం కలిగించింది భక్తులందరూ నమస్కరించి పూజలు చేసి నాగపాములు రియల్ గా చూసుకున్నారు



# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు

## విద్య రంగం లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి





**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 9 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన
ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలి కలెక్టర్
జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , సన్మానాలు
రా.నా.జ లో 560 ఆ పై మార్కులు సాధించిన ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన సత్కార ప్రశంసలు
---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
విద్య రంగం లో మెదక్ జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం: పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. విద్యారంగంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.
సమాజంలో వ్యక్తి నీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు . విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటి లలో స్థానాన్ని పొందడానికి, ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్థాయి లో ఉండాలని కోరారు.
జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నిధులతో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం,

## ముద్దా బాబుల్ రెడ్డి.






**రైల్వే కోడూరు జూన్ 9 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం పుల్లంపేట పంచాయతీ పరిధిలోని భావన ఋషి దేవాలయ వీధిలో ఎంపీ నిధులతో సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించినట్లు మంగళవారం వైసీపీ నాయకుడు కులం పేట మండల మాజీ ఎంపీపీ ముద్దాబాబుల్ రెడ్డి తెలియజేశారు, ఈ సిమెంట్ రోడ్డు పనులకు గాను వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి తొమ్మిది లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు బాబుల్ రెడ్డి తెలిపారు, ముందుగా మాజీ సర్పంచి ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి సిమెంటు పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించగా బేవర్స్ వింగ్ అధ్యక్షుడు భోగ పార్థసారథి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు బాబుల్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీనివాసులు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, వైసీపీ నాయకులు బికే మని, సామా రాంబాబు సిద్ధారెడ్డి,హరి, తదితర వైసిపి నాయకులు మరియు భావన ఋషి దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రామిరెడ్డి కుంటలో గుర్తు తెలియని శవం లభ్యం,

**రైల్వే కోడూరు జూన్ 9 రిపబ్లిక్ న్యూస్.**
చిట్వేలి మండలం నగిరిపాడు, నగిరిపాడు పంచాయతీ పరిధిలోని ఎగువపల్లె ఫారెస్ట్ ప్రాంతంలోని రామిరెడ్డి కుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైనట్లు చిట్వేలి పోలీసులు తెలియజేశారు, సుమారు నాలుగు రోజుల క్రితం హత్య చేసి ఈ కుంటలో పడవేసి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు మృతి మీ శరీరంపై ప్యాంటు మాత్రమే ఉందని పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారన్నారు శవాన్ని గుర్తించగల వ్యక్తులు ఎవరైనా రాగలిగితే చిట్వేలి పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.



# ఏనుగండ్లలో పేకాట స్థావరంపై దాడి

## ఏడుగురు పట్టివేత రూ.15,100 నగదు స్వాధీనం

## మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 9( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూల్చారం మండలంలోని ఏనుగండ్ల గ్రామంలో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. మన్నే కిష్టయ్య కిరాణా షాప్ వెనుక భాగంలో కొందరు పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.15,100 నగదుతో పాటు పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం కూల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో పేకాట, జూదం, మాదకద్రవ్యాల రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేరడి గుంట మక్తగూడెం హరిత గ్రామాలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ సాయికుమార్

**ఆందోల్ ప్రతినిధి జూన్ 9 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ మండలం నేరడిగుంట & మక్తాగూడెం గ్రామాలను హరిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ గారు ఈరోజు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ ఎం డి ఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ శ్రీ ప్రసాద్, ఐ ఫ్ స్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నేరడిగుంట మరియు మక్తాగూడెం గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన మొక్కల సరఫరాతో పాటు, వాటి సంరక్షణ, పెంపకం మరియు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో



మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో పెంచి సంరక్షించేందుకు హెచ్ ఎం డి ఏ సహకారం అవసరమని కోరారు.
పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ గారు స్వయంగా ఎవీణూ ఉన్నతాధికారిని కలిసి గ్రామాల అవసరాలను వివరించడం విశేషం. నేరడిగుంట మరియు మక్తాగూడెం గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరగా, శ్రీ ప్రసాద్,

# ఆందోల్ జోగిపేట మున్సిపల్1.2.3.4.20.5 వార్డుల సమావేశం






**ఆందోల్ ప్రతినిధి జూన్ 9 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు జోగిపేట మార్కెట్ యార్డ్ లో ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ 1 వార్డు 2 వాడు 3 వాడు 4 వాడు 20వ వార్డు 5 వార్డులకు సంబంధించి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్పర్సన్ ఎస్ కృష్ణారెడ్డి గారు వైస్ చైర్మన్ సత్యనారాయణ కౌన్సిలర్లు అరుణ్ కుమార్ కొషికే రాజశేఖర్ మర్రి అరుణ హనుమంతరావుపేట శోభా నారాయణ గౌడ్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ జిశాన్ మరియు పిట్ల లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో భాగంగా ఈ 99 రోజుల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందంటూ చెప్పవచ్చారు. ప్రజా పాలనలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మధ్య పాలన కొనసాగించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతూ ఉందంటూ ఆయన చెప్పొచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆశీస్సులతో ఆందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధికై 65 కోట్ల రూపాయలు మంజూరు చేయించారంటూ ఆయన చెప్పుకొచ్చారు.ప్రతి వార్డులో ఒకటిన్నర నుంచి మూడు కోట్ల రూపాయల వరకు అభివృద్ధి పనులకు రూపకల్పన చేశారంటూ ఆయన వివరించారుఈ అభివృద్ధి పనులతో ఆందోల్ జోగిపేట ఎంతో అభివృద్ధి జరగనున్నట్టు ఆయన చెప్పారు. వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆందోల్ జోగిపేట ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పొచ్చారు.మరో మూడు నెలల్లో అభివృద్ధి పనులు కూడా మొదలుకానున్నాయంటూ ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలనలో సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య వ్యక్తులు మాట్లాడాల్సింది అని కోరగా మాజీ ఎంపీపీ హెచ్ రామ గౌడ్ గారు మాట్లాడుతూ మున్సిపల్ లో సిబ్బంది లోపం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది ఆయన విమర్శించారు. సిబ్బంది పెంచుతూ సమస్యల పరిష్కారం దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని కార్యవర్గం ముందుకెళ్లాలంటూ సూచించారు. దోమల బెడద మురికి కాలువల బెడదతో జోగిపేట జనాలు అస్వస్థకు గురవుతున్నారు అంటూ అధికారులకు చెప్పుకొచ్చారు. మంత్రి గారికి సమస్యలు వివరిస్తూ సిబ్బందిని పెంచాలంటూ సూచిస్తూ త్వర త్వరగా సమస్య పరిష్కారానికి దిశగా అడుగులు వేయాలంటూ చెప్పుకొచ్చారు. 9వ వార్డు కౌన్సిలర్ శోభా నారాయణ గౌడ్ తనయుడు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పలు సమస్యలపై వివరించారు సత్వరమే సమస్యలు పరిష్కరించాలంటూ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత, తల్లిపై దాడి

## బాధితులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు -నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



**కళ్యాణదుర్గం క్రైమ్, జూన్ 09,(రిపబ్లిక్ న్యూస్):**
కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు వెంకటరమణ స్వామి, ఆయన తల్లిపై అందరు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరూ కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించం**

ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వెంకటరమణ స్వామి, ఆయన తల్లిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఘటనకు బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించరాదని అన్నారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన వారిలో జిల్లా అధ్యక్షుడు తో



పాటు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కడపం దామోదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పురి దేవరాజ్, జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ బంగారు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం, నరసింహమూర్తి యాదవ్ తదితర బీజేపీ నాయకులు ఉన్నారు.

# నెలాఖరులోగా నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశం**

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో పర్యావరణ హిత కార్యక్రమాల వేగవంతం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా జిల్లాలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటును ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఈ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అల్ట్రా డెన్సిటీ మొక్కల పెంపకానికి అనుకూలంగా గుర్తించిన 13 విద్యాసంస్థల్లో ఈ నెల 19వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని, మిగిలిన 37 విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను నెలాఖరులోగా పర్యావరణ హిత కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్య సాధనలో భాగంగా నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల మొక్కలతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. స్థలం అందుబాటులో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో వెంటనే మొక్కల నాటే కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ శాఖల పరిధిలోని విద్యాసంస్థల్లో అవసరాలకు అనుగుణంగా హరిత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వ్యర్థాలు, ద్రవ వ్యర్థాలు, గ్రీన్ వాటర్ నిర్వహణ కోసం సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు, గ్రే వాటర్ పిట్లు, కిచెన్ వేస్ట్ పిట్లను నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పనులను ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చేపట్టాలని, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీల్లో మున్సిపల్ శాఖ ద్వారా పనులు పూర్తి చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో కన్హా హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వ మధ్య నెట్ జీరో పర్యవేక్షణ కోసం కుదిరిన ఒప్పంద పత్రాన్ని సంస్థ ప్రతినిధులు కలెక్టర్‌కు అందజేశారు.

ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ సురేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# జిల్లాలో 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన లక్ష్యం

**56 పాఠశాలల్లో 'అనంత అరణ్య' ప్లాంటేషన్ కార్యక్రమం**

**జలధార - జలహారతి పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి**

**హార్టికల్చర్ విస్తరణతోనే రైతుల ఆదాయం, జిల్లా జీడీపీ పెరుగుతుంది : కలెక్టర్ రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, జూన్ 09( రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఆర్థికాభివృద్ధి, రైతుల ఆదాయాల పెంపు లక్ష్యంగా హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా జిల్లా జీడీపీని గణనీయంగా పెంచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కార్యాచరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీఓలు, ఉపాధి హామీ, జలవనరులు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హార్టికల్చర్ విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, అనంత అరణ్య (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్), జలధారజలహారతి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అమలవుతున్న అనంత అరణ్య కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన 56 విద్యాసంస్థల్లో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్స్, సోక్ పిట్స్, సోలార్ ఎనర్జీ వినియోగం వంటి కార్యక్రమాలు చేపట్టి వాటిని నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. జిల్లా ఆర్థికాభివృద్ధిలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తోందని... ప్రస్తుతం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న ఉద్యానవన పంటలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం 49 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ ద్వారా సుమారు రూ.7,500 కోట్ల ఆదాయం లభిస్తుండగా, 2.70 లక్షల హెక్టార్లలో సాగవుతున్న సంప్రదాయ వ్యవసాయం ద్వారా రూ.3,500 కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. రైతుల ఆదాయాలు, జిల్లా జీడీపీ, తలసరి ఆదాయాన్ని పెంచేందుకు హార్టికల్చర్ విస్తరణపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. డోన్, మహానంది వంటి ప్రాంతాల్లో ఉద్యానవన పంటల ద్వారా అధిక ఆదాయాలు వస్తుండగా, వరి సాగుపై అధికంగా ఆధారపడుతున్న కొన్ని మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉందని పేర్కొన్నారు. రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల వైపు మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది 5,000 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఏ ప్రాంతానికి ఏ పంట అనుకూలమో గుర్తించి రైతులకు అవగాహన కల్పించాలని, లబ్ధిదారుల ఎంపిక, సాగు వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువత, మహిళా సంఘాలు, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పాలు ఆధారిత ఉత్పత్తులు, గోంగూర పికిల్స్, మిల్లెట్ ఉత్పత్తులు, ఆర్గానిక్ సోప్స్, బేకరీ ఉత్పత్తులు తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూలై నెలలోపు కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో పశు సంవర్ధక రంగం ద్వారా సుమారు రూ.5,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, పాల ఉత్పత్తిని పెంచేందుకు పశువులకు నాణ్యమైన మేత, దాణా అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుండగా, జిల్లాకు 16 లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. జలధార – జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన 2,150 పనులలో 761 పనులు పూర్తయ్యాయని, ఇంకా పూర్తి కాని పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి నమోదైన మండలాల్లో అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం పాటలు

**మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం పాటకు భారీ స్పందన**

**దుకాణాలను భారీ ముత్తాలకు చెల్లించి దక్కించుకున్న వ్యాపారస్తులు**

**మార్కెట్ యార్డుకు లక్షల రూపాయలలో రానున్న ఆదాయం**

**మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబుకు వెల్లువెత్తుతున్న ప్రశంసలు**





మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు

**నంద్యాల, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డ్‌లోని దుకాణాలకు మంగళవారం వేలలు నిర్వహించడం జరిగింది. సుమారు 16 సంవత్సరముల తర్వాత జరిగిన ఈ వేలం పాటలు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి సుదీర్ఘకాలం తర్వాత మార్కెట్ యార్డ్ దుకాణాలకు వేలంపాటలు నిర్వహించి రూ లక్షల రూపాయల ఆదాయాన్ని మార్కెట్ యార్డ్ కు దక్కించడంలో అనేక ఒత్తిడి లను ఎదుర్కొని కీలక పాత్ర పోషించిన చైర్మన్ హరిబాబుకు పట్టణంలో పలువు నాయకులతో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి వ్యాపారులు, పెట్టుబడిదారులు, స్థానిక వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున స్పందన రావడంతో పాటు దరఖాస్తులు సమర్పించారు. వ్యాపార అవకాశాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో వ్యాపారదారులకు మార్కెట్ యార్డ్‌లో దుకాణాలు దక్కించుకోవాలనే ఆసక్తి పెరిగిందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాల విస్తరణ, భవిష్యత్ వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దరఖాస్తుదారులు పోటీపడ్డారు. వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


**నంద్యాల మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం ఫలితాలు**

షాప్ నెం.1 షేక్ ఇమ్రాన్ ఖాన్ రూ.32,200, షాప్ నెం.2 అజ్మీర్ రూ.27,000, షాప్ నెం.3 సురేంద్ర రూ.23,000, షాప్ నెం.4 మాబు భాష రూ.23,800, షాప్ నెం.5 చాంద్ బాషా రూ.27,700, షాప్ నెం.6 హర్ష రూ.30,100, షాప్ నెం.7 చాంద్ బాషా రూ.35,500, షాప్ నెం.8 నూర్ భాష రూ.34,500, షాప్ నెం.9 షేక్ సమ్మద్ భాష రూ.42,000, షాప్ నెం.10 భూషణ్ రెడ్డి రూ.51,000, అత్యధిక బిడ్: షాప్ నెం.10 భూషణ్ రెడ్డి రూ.51,000. దక్కించుకున్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి -బీఎల్ఓలకు స్వయంగా శిక్షణ ఇచ్చిన జిల్లా కలెక్టర్**

**అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమ శిక్షణలో కలెక్టర్ స్వయంగా పాల్గొని బీఎల్ఓలకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలు, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని బీఎల్ఓలకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఓటరు జాబితాల రూపకల్పన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల నిర్వహణ జరుగుతుందని వివరించారు.

**తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు**

ఓటర్లు తప్పుడు వివరాలతో డిక్లరేషన్ ఇస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్-31 ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా అధికారిక విధుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై సెక్షన్32 కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

**ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ**

జూన్ 15 నుంచి ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**రాజకీయ పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలి**

ఎన్నికల ప్రక్రియలో పనిచేసే అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు.

**ఓటరు నమోదు అర్హతలపై అవగాహన**

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరసత్వం, 01-07-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జూలై 14 వరకు ఇంటింటి సర్వే**

జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి, ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఒకే ఫారాన్ని పునరావృతంగా డిజిటలైజ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటలైజ్ చేసిన ఫారాలపై స్పష్టమైన గుర్తింపు ఉండాలని తెలిపారు.

**ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి**

ఎన్యుమరేషన్ ఫారమ్‌లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా**

డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ఫారం6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం7 ద్వారా తొలగింపు, ఫారం8 ద్వారా మార్పులు లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు.

**సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా**

అన్ని క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం పూర్తి పారదర్శకతతో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

**అవసరం లేని పత్రాలు సేకరించవద్దు**

ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, పాత ఎపిక్ కార్డు వంటి పత్రాల జిరాక్స్ కాపీలు సేకరించవద్దని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు లేదా నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి స్వీకరించాలని చెప్పారు.

**పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి**

జూలై 14లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉంటుందని ఈ మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పర్యవేక్షించాలని తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూడాలని, అవసరమైతే కేంద్రాల విభజన చేపట్టాలని తెలిపారు. అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు.

**హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి**

ఏఈఆర్ఓలు అందరూ హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ, ఈఆర్ఓ వెంకట శివ, నందికొట్కూరు, మిడుతూరు, పాములపాడు, కొత్తపల్లి, జూపాడుబంగ్లా, పగిద్యాల మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com